# 304

“యెహోవా నాకు వెలుగు రక్షణయునైయున్నాడు”

కీర్తన 27:1

పల్లవి:ఉదయ సాయంత్రములనెల్ల వేళల ప్రభువా
నే ధ్యానించి పాడెదన్
పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుండని
దూతలు పాడుట వినబడుచుండున్

1. యెహోవాయే నాకు వెలుగు రక్షణయు
నే నెవరికి వెరతును
యెహోవాయే నా ప్రాణదుర్గంబాయె
శత్రువులు తొట్రిల్లిరి ॥ఉదయ॥

2. యుద్ధము చేయుటకు దండు దిగినను
నా హృదయము భయపడదు
యుద్ధము రేగినను దీనియందు నే
ధైర్యము విడువకుందున్ ॥ఉదయ॥

3. యెహోవా యొద్ద వరమొక్కటడిగితిని
దానిని వెదకుచున్నాను
యెహోవా ప్రసన్నత జూచి ఆలయమున
ధ్యానించుటయే నా ఆశ ॥ఉదయ॥

4. తన పర్ణశాలలో నను జేర్చి కాచును
నా ఆపత్కాలమునందు
తన గుడారములోన నను దాచియుంచును
దుర్గముపై నెక్కించును ॥ఉదయ॥

5. నా సన్నిధి వెదకి నా స్వరము వినుమని
నీవు పల్కితివి గాన
నీ సన్నిధిని వెదకి నీ స్వరమే వినెదను
నీ సముఖమును దాచకు ॥ఉదయ॥